ప్రతిపక్షం
www.prathipaksham.in

గురువారం 09.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 199 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu

ఐసీసీ టెస్టు ర్యాంకులలో జడేజా, సిరాజ్ హవా 12

తొలగని ఉత్కంఠ

బీసీ బిల్లు గవర్నర్ వద్ద ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉందన్న సింఘ్వీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 200ను దుర్వినియోగం చేస్తున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. గవర్నర్లు బిల్లులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, శాసన వ్యవస్థ చేసిన చట్టాలను త్రిశంకు స్వర్గంలో ఉంచుతున్నారని పేర్కొన్నారు. తమిళనాడులో ఒక బిల్లు ఐదేళ్లు గవర్నర్ వద్దే ఉందన్న సింఘ్వీ, ప్రజల ద్వారా ఎన్నికైన సభ్యులు చేసే చట్టాలను ఆమోదించకపోతే ఎలా అని ప్రశ్నించారు. సమగ్ర అధ్యయనం చేశాకే బీసీ బిల్లుపై జీఓ తెచ్చారని, ఈ సమయంలో స్టే ఇవ్వడం కూడా సరికాదని పేర్కొన్నారు.

విచారణ నేటికి వాయిదా.. 42 శాతం కోటాపై వాడీవేడీ వాదనలు

- స్టే ఇచ్చేందుకు నిరాకరించిన హైకోర్టు
- జీఓ 9 రాజ్యాంగ విరుద్ధమన్న పిటిషనర్లు
- కోటా 67 శాతానికి చేరిందని కోర్టు దృష్టికి
- ఏకగ్రీవ మద్దతు ఉందన్న సర్కారు లాయర్‌సింఘ్వీ
- శాసనసభ చట్టాన్ని ఎవరు ప్రశ్నించలేరంటూ వాదన
- డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగానే కోటా పెంపు
- ఇక్కడ ఆర్టికల్200ను దుర్వినియోగం చేస్తున్నారు
- ఎన్నికల సమయంలో కోర్టులు జోక్యం చేసుకోవద్దు
- ధర్మాసనం ముందు సింఘ్వీ బలమైన వాదనలు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 8: స్థానిక సంస్థల ఎన్నికల లో బీసీ రిజర్వేషన్ల అంశంపై ఉత్కంఠ కొనసాగు తోంది. జీఓ నంబర్ 9ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణను హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. పగలు 2.15 గంటలకు విచారణ జరపనుంది. బుధవారం సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేస్తోందని పిటిషనర్లు వాదించారు. రాజకీయాలకు అతీతంగా బీసీ రిజ ర్వేషన్లకు మద్దతు లభించిందని ప్రభుత్వం తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ గుర్తుచేశారు. శాసన వ్యవస్థ చేసిన చట్టాన్ని ఎవరూ ప్రశ్నించలే రని వాదించారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ వి డుదలైందన్న సింఘ్వీ ఎన్నికల ప్రక్రియలో కోర్టులు జోక్యం చేసుకోవద్దని తీర్పులున్నాయన్నారు. జీఓ నంబర్ 9ను సవాల్ చేస్తూ మాధవరెడ్డి అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేయగా, అనుకూలంగా, వ్యతిరే కంగా పలు ఇంప్లీడ్ పిటిషన్లు

..:: మిగతా 2లో

42 శాతం కోటాతోనే ఎన్నికలు

బీసీలకు అన్యాయం జరగనివ్వం

రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

- హైకోర్టులో బలమైన వాదనలు వినిపించాం
- చట్టసభలలో బీజేపీ, బీఆర్ఎస్ సహకరించాయి
- ఇప్పుడు న్యాయస్థానంలోనూ కలిసి రావాలి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది
- మేమేం చేస్తున్నామో ప్రజలు చూస్తున్నారు
- మీడియాతో క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 8: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపై ప్రభుత్వం తరుపున వాదనలు బలంగా వినిపించామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైకోర్టులో వాదనలు పూర్తయిన తర్వాతన ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ దేశంలో తొలి రాష్ట్రంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్తున్నామన్నారు. సభలో తాము మాట్లాడినప్పుడు బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టంగా మద్దతు ఇచ్చారని తెలిపారు. బలహీనవర్గాల సామాజిక న్యాయం అమలు దృష్ట్యా రాజకీయాలకు అతీతంగా అందరం ఐక్యంగా ఉండాలని కోరారు. రిజర్వేషన్లకు సభ ఏకగ్రీవ తీర్మానం చేసిందన్నారు. 'కోర్టులో అఫిడవిట్లు ఉండవు, ఇంప్లీడ్ కావాలని బీజేపీ, బీఆర్ఎస్ ను కోరామని మంత్రి తెలిపారు. కులగణన సర్వేలో బీఆర్ఎస్, బీజేపీ నేతలు కొంతమంది పాల్గొనలేదని మరోమారు ప్రస్తావించారు. ప్రజలు 97 శాతం సర్వే లో పాల్గొన్నారని

..:: మిగతా 2లో

నేడే 'స్థానిక' నోటిఫికేషన్

- అందరూ సిద్ధంగా ఉండాలి
- తగిన ఏర్పాట్లు చేసుకోవాలి
- క్షేత్రస్థాయిలో పరిశీలన జరపండి
- శాంతిభద్రతలను సమీక్షించండి
- కలెక్టర్లకు ఎస్ఈసీ రాణి కుముదిని ఆదేశం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 8: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని బుధవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొదటి దశ నోటిఫికేషన్ జారీ చేయడానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ముందుగానే క్షేత్ర స్థాయిలో అన్నింటినీ సమీక్షించుకోవాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో సహకరించాలని, సెన్సిటివ్ ప్రదేశాలలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. నామినేషన్లు, శాంతి భద్రతలపై తగు సూచనలు చేశారు. తెలంగాణలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఉదయం 10.30 గంటల నుంచి అధికారులు నామినేషన్లు స్వీకరించనున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో నోటిఫికేషన్ ను నిలుపుదల చేస్తూ స్టే ఇవ్వాలని పిటిషనర్ కోరారు. అయితే, పిటిషనర్ విజ్ఞప్తిని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో ఎన్నికల ప్రక్రియ యథావిధిగా కొనసాగనుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూలు ప్రకారం తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు, ఆ తర్వాత సర్పంచి, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు అందరు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

..:: మిగతా 2లో

రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

- ఎడారి గాలి నుంచి స్వచ్ఛమైన నీరు
- హానికర కర్బన ఉద్గారాలు ఇక దూరం
- వినూత్న ఆవిష్కరణకు తగిన గుర్తింపు
- శాస్త్రవేత్తలకు సంయుక్తంగా బహుమతి

స్టాక్ హోమ్ (స్వీడన్)

అక్టోబరు 8: ఎడారి గాలి నుంచి స్వచ్ఛ నీటిని సేకరించడం, వాతావరణంలోని హానికర కర్బన ఉద్గారాలను బంధించడం వంటి అసాధారణ పనులకు వీలు కల్పించే వినూత్న ఆవిష్కరణకు ఈ యేడాది రసాయన శాస్త్రంలో అత్యున్నత పురస్కారం లభించింది. 2025 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతిని ముగ్గురు శాస్త్రవేత్తలు సంయుక్తంగా గెలుచుకున్నారు. జపాన్‌కు చెందిన సుసుము కిటగావా, ఆస్ట్రేలియాకు చెందిన రిచర్డ్ రాబ్సన్, అమెరికాకు చెందిన ఒమర్ ఎం. యాఘీని ఈ పురస్కారానికి ఎంపిక

..:: మిగతా 2లో

'జూబ్లీహిల్స్' అభ్యర్థిగా నవీన్ యాదవ్

- అధికారికంగా ప్రకటించిన ఏఐసీసీ
- యువ నేత పట్ల అధిష్టానం మొగ్గు
- మాజీ ఎంపీ అంజన్ కుమార్ కు నిరాశ
- నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 8: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును ఖరారు చేసింది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటనను ఏఐసీసీ

..:: మిగతా 2లో

కోనసీమలో భారీ అగ్ని ప్రమాదం

- ఆరుగురు మృతి: 8 మందికి గాయాలు
- బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- బాధితులను ఆదుకుంటామని మంత్రి లోకేశ్ హామీ

ప్రతిపక్షం ప్రతినిధి, కాకినాడ

అక్టోబరు 8: డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో బుధవారం నాడు భారీ అగ్నిప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలోని లక్ష్మీగణపతి బాణసంచా తయారీ కేంద్రంలో ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. పేలుడు ధాటితోపాటు మంటల నుంచి బయటకు రాలేక, ఊపిరాడక, కాలిన గాయాలతో ఆరుగురు మృతిచెందారు. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతిచెందిన వారిలో ముగ్గురు మహిళలు ఉండగా, ముగ్గురు పురుషులు ఉన్నారు. మందుగుండు తయారు చేస్తుండగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని, దట్టమైన పొగ అలుముకుందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే

..:: మిగతా 2లో

ప్రజలంతా 'స్వదేశీ'ని స్వీకరించాలి

దేశ ప్రజలంతా 'స్వదేశీ'ని స్వీకరించి, దేశ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. నవీ ముంబైలో అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను బుధవారం ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు.

11

మరో ముగ్గురు చిన్నారుల మృతి

మధ్యప్రదేశ్‌లో దగ్గు సిరప్ మరణాలు కొనసాగుతూనే ఉన్నాయి. 24 గంటలలో మరో ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఇప్పటి వరకు మధ్యప్రదేశ్‌లో కాఫ్ సిరప్ మరణాలు 20కి చేరాయి. చింద్వారాలో 17 మంది, పంధుర్నాలో ఒకరు, బేతుల్‌లో ఇద్దరు చనిపోయారు.

11

భారతదేశంతో యుద్ధం జరగవచ్చు

భారతదేశంతో యుద్ధం జరిగే అవకాశాలను కొట్టిపారేయలేమని పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించారు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే తమకు అనుకూలంగా ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు.

11

భారీ నష్టాలు చవిచూసిన మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం తీవ్ర ఒడిదుడుకుల మధ్య నష్టాలతో ముగిశాయి. ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైనా, ఆ జోరును మాత్రం అవి నిలబెట్టుకోలేకపోయాయి.

11